డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలి

మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి

నస్రుల్లాబాద్, నవంబర్ 8 : అందరూ ఒకే రకమైన పంటలను పండించి నష్టపోకుండా, డిమాండ్ ఉండి మార్కెట్‌లో ఎక్కువ ధర లభించే పంటలను సాగుచేయాలని ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామంలో ఉన్న రైతువేదిక భవనంలో ఆయిల్ పామ్ సాగుపై జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోచారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎకరానికి 57 మొక్కలను నాటవచ్చని, ఈ మొక్క ఒకసారి నాటితే 30 ఏండ్లపాటు దిగుబడి వస్తుందని తెలిపారు. విస్తీర్ణం పెరిగితే స్థానికంగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, జిల్లా ఉద్యానశాఖ అధికారిణి జ్యోతి, బాన్సువాడ ఏడీఏ లక్ష్మీప్రసన్న, డివిజన్ ఉద్యానశాఖ అధికారిణి సంతోషి, ఆయిల్ పామ్ ఏరియా మేనేజర్ మోహన్, తహసీల్దార్ లత, మాజీ ఎంపీపీ రఘు, మండల నాయకులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో పూజలు

నస్రుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠన కారక్రమంలో ప్రభుత్వ సలహాదారు పోచారం, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. రూ.24 లక్షలతో నిర్మించిన పెద్దమ్మ ఆలయం, రూ.4లక్షలతో నిర్మించిన ప్రహరీని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విఠల్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు మల్లేశ్, ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం చదువుకోవాలి

మాట్లాడుతున్న మానసిక వైద్యుడు రమణ

రామారెడ్డి, నవంబర్ 8 : విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దని, ఒక ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని జిల్లా మానసిక వైద్యుడు రమణ అన్నారు. మండలంలోని ఉప్పల్‌వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు, సెల్‌ఫోన్ తదితర వాటికి బానిసలు కావొద్దని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 14416ను ఉపయోగించుకోవాలని, అందుబాటులో ఉన్న మెడికల్ ఆఫీసర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ వర్కర్ డాక్టర్ వంగ రాహుల్ నేత, ప్రిన్సిపాల్ శివరాం, అధ్యాపకులు సురేందర్‌రెడ్డి, హరిసింగ్, బాబు, సౌందర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణలో పండించే బియ్యానికి మంచి పేరుంది

పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డీఎస్.చౌహాన్

కామారెడ్డి, నవంబర్ 8 : తెలంగాణ రాష్ట్రంలో పండించే బియ్యానికి మంచి పేరుందని, ఆ బియ్యం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డీఎస్.చౌహాన్ అన్నారు. కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన బియ్యం ఇతర రాష్ట్రాలు, దేశాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మిల్లర్లకు వారిగత సీఎంఆర్ పని తీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించనున్నట్లు చెప్పారు. మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని సూచించారు. మిల్లర్ల సహకారంతో ధాన్యం సేకరించి, మిల్లింగ్ చేయనున్నట్లు చెప్పారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కాంటా అయిన మూడు, నాలుగు రోజుల్లోనే డబ్బులు చెల్లించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మాట్లాడుతూ.. జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 51,480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచామని తెలిపారు. ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసేందుకు పది ట్రాన్స్‌పోర్టర్లను ఏర్పాటు చేశామన్నారు. ఎస్పీ సింధూశర్మ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక నుంచి అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా పెట్టామని తెలిపారు. అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, విక్టర్, ఆర్డీవో రంగనాథ్‌రావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్‌చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకారం అధికారి రాంమోహన్, జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, రైస్ మిల్లర్లు, ఆయా కేంద్రాల ఇన్‌చార్జిలు, రైతులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డీఎస్.చౌహాన్

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

క్రీడాకారులు ప్రవళిక, భవానీలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కామారెడ్డి రూరల్, నవంబర్ 8 మండలంలోని గర్గుల్‌లో జడ్పీహెచ్ఎస్‌కు చెందిన క్రీడాకారులు రణబోయిన ప్రవళిక, కమ్మరి భవానీ రాష్ట్రస్థాయి (అండర్ 17) హాకీ పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మం శుక్రవారం తెలిపారు. ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు నిజామాబాద్‌లోని నవ్యభారతి గ్లోబల్ హైస్కూల్ లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడితోపాటు ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు క్రీడాకారులను అభినందించారు.

కొత్త సొసైటీని ఏర్పాటు చేయాలని వినతి

నాగిరెడ్డిపేట, నవంబర్ 8: నాగిరెడ్డిపేట మండలంలో ఆత్మకూర్ పరిధిలోని రైతుల సంక్షేమం కోసం నూతన సొసైటీని ఏర్పాటు చేయాలని డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డికి మాజీ జడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. తాండూర్, కిచ్చన్నపేట సొసైటీ పరిధిలో 17 గ్రామపంచాయతీలు 20 గ్రామాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆత్మకూర్ గ్రామం కేంద్రంగా ఆత్మకూర్, జలాల్‌పూర్, ఎర్రారం, అచ్చయపల్లి, రామక్కపల్లి, మాటూర్, మాసన్‌పల్లి గ్రామాల రైతుల కోసం నూతన సొసైటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఆత్మకూర్‌లో 100 మెట్రిక్‌టన్నుల గోదాములు, ఎకరం స్థలం ఉన్నట్లు తెలిపారు.

తరుగుపేరిట మోసం చేస్తే సహించం

- సబ్‌కలెక్టర్ కిరణ్మయి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నస్రుల్లాబాద్, నవంబర్ 8 : నస్రుల్లాబాద్ ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని బొమ్మన్‌దేవ్‌పల్లి, దుర్కి ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని అంకోల్ క్యాంపులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి శుక్రవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రం ఎగుమతి చేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లులో దిగుమతి చేసే సమయంలో మిల్లర్లు తరుగు పేరిట రైతులను మోసం చేస్తే సహించేది లేదని అన్నారు. అనంతరం దుర్కి పారిజాత రైస్ మిల్లును పరిశీలించారు. ఆమె వెంట తహసీల్దార్ భావయ్య తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రానికి పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ కిరణ్మయి

ఎల్‌వోసీ అందజేత

బాధితుడికి ఎల్వోసీ అందజేస్తున్న నాయకులు

గాంధారి, నవంబర్ 8 : మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన కోరబోయిన అంజయ్య కుటుంబానికి సంగారెడ్డి జిల్లా అల్లాదుర్గం వద్ద ఇటీవల రోడ్డుప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అంజయ్య భార్య సవితతోపాటు బంధువు చరణ్ అనే యువకుడు మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన అంజయ్యను హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అంజయ్యకు అత్యవసర చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల ఎల్‌వోసీని మంజూరు చేయించారు. ఎల్‌వోసీని బాధితుడికి ఏఎంసీ మాజీ చైర్మన్ వంజరి శంకర్ శుక్రవారం అందజేశారు.

పుస్తె, మెట్టెలు అందజేత

మాచారెడ్డి,నవంబర్ 8 : మండలంలోని సోమార్‌పేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పాతకాల శంకర్ కూతురు భవాని వివాహానికి శ్రీలక్ష్మీనర్సింహా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ముత్యాల నర్సింహారెడ్డి పుస్తె, మెట్టెలు అందజేశారు. ఈసందర్భంగా వధువు కుటుంబ సభ్యులు నర్సింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాజలింగం ఉన్నారు.

సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలి

మాచారెడ్డి, నవంబర్ 8 : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అనిల్ అన్నారు. ఘన్‌పూర్‌లోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, షీటీం. తదితర చట్టాలపై కళాబృందం ద్వారా శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ప్రభాకర్, శేషారావు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 8 : మండలంలోని కాటేపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని శుక్రవారం పశువైద్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యులు మాణికుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో 226 ఆవులు, 167 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. నాయకులు మల్లప్ప పటేల్, చాంద్‌పాషా, గోపాలమిత్ర రవీందర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

కామారెడ్డి, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వివేకానంద వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి పైగా పాల్గొన్నారు. షుగర్, థైరాయిడ్ తదితర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు మురళి, హరీశ్, అజయ్, రాజశేఖర్, శ్రుతిరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారుతి, కార్యదర్శి కృష్ణహరి, సభ్యులు కైలాస్ సంతోష్, భూపేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

రాజంపేట్, నవంబర్ 8 : ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని 9, 10వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాల్లో రెండు రోజులపాటు నిర్వహించే ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

భోజనాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 8 : ఎల్లారెడ్డి పట్టణంలోని గూడెం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ శుక్రవారం పరిశీలించారు. షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని సూచించారు. ఆయన వెంట హెచ్ఎం హరీశ్, కౌన్సిలర్ జంగం నీలకంఠం అప్ప, నాయకుడు తిరుపతి ఉన్నారు.

విద్యార్థులకు ఎన్ఏసీ మాక్ టెస్టు

పోటీలో పాల్గొన్న బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

లింగంపేట, నవంబర్ 8: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎన్ఏసీ మాక్ టెస్టు -3 పరీక్షలను శుక్రవారం నిర్వహించినట్లు ఎంఈవో షౌకత్ అలీ తెలిపారు. విద్యార్థుల ప్రగతిని గుర్తించేందుకు 3, 6, 9 తరగతుల విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని చెప్పారు. ఎంఈవో వెంట గంగాధర్, సిద్ధిఖీ తదితరులు ఉన్నారు.

ప్రారిశుద్ధ్య పనుల పరిశీలన

పనులు పరిశీలిస్తున్న ఎంపీవో

లింగంపేట, నవంబర్ 8 : మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను మండల పంచాయతీ అధికారి మల్హారీ శుక్రవారం పరిశీలించారు. గ్రామల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కార్మికులకు సూచించారు. మండలంలోని బాయంపల్లి, మెంగారం, బాణాపూర్ తండా, బోనాల్ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులతో పాటు కులగణన సర్వేను పరిశీలించారు. ఆయన వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీహెచ్.వీఆర్ఆర్ వరప్రసాద్

కామారెడ్డి, నవంబర్ 8 : మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీహెచ్.వరప్రసాద్ తెలిపారు. ఈ నెల 9న న్యాయ సలహా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయ సేవాధికార సంస్థ చట్టం 1987లో తీసుకువచ్చినప్పటికీ 1995 నుంచి ఆచరణలోకి వచ్చిందని అన్నారు. విద్యార్థి దశలోనే మహిళ, చిన్న పిల్లలు, వయోవృద్ధులు, వరకట్నం చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కొత్తగా వచ్చిన చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ నాగరాణి, సాందీపని విద్యా సంస్థల చైర్మన్ హరిస్మరన్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సురేశ్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మోహన్‌రావు, డీఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట మండలం పోల్కంపేటలో..

లింగంపేట, నవంబర్ 8 : నూతన చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని షీ టీం సభ్యురాలు సుప్రజ అన్నారు. మండలంలోని పోల్కంపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చట్టాలపై అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని సూచించారు. సైబర్‌నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మహిళలు, బాలికలు, యువతులు ఆకతాయిల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటే టోల్‌ఫ్రీ నంబర్లు 1930, 100, 108, 181 సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పెంటయ్య, హామేద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు

గాంధారి, నవంబర్ 8 : ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని (గుడిమెట్) మహాదేవుని గుట్టపైకి వెళ్లే రోడ్డు కోతకు గురైంది. దీంతో గుట్టపైకి వెళ్లే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాంధారి మాజీ సర్పంచ్ పెద్దబూరి సత్యం పొక్లెయిన్ సహాయంతో రోడ్డుకు శుక్రవారం మరమ్మతులు చేయించారు. సర్పంచ్‌కు ఆలయ పూజారి మహదేవ్ స్వామీజీతోపాటు గ్రామస్తులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల తనిఖీ

లింగంపేట, నవంబర్ 8: మండలంలోని బూరుగిద్దలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో షౌకత్ అలీ శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ రికార్డులు, విద్యార్థుల హాజరుపట్టికలు పరిశీలించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఎన్ఏఎస్ మాక్ టెస్టు-3ని పరిశీలించి, పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఎం పద్మ, అశోక్ ఉన్నారు.

త్రిలింగేశ్వరాలయం అభివృద్ధికి కృషిచేయాలి

నాగిరెడ్డిపేట, నవంబర్ 8 : పురాతన శైవక్షేత్రమైన త్రిలింగేశ్వరాలయాన్ని అభివృద్ధి చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్మ దత్తు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఆర్డీవో ప్రభాకర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆలయాన్ని ఇటీవల ఆలయ చరిత్ర, అవసరాల వివరాలను ఆర్డీవో ద్వారా తమ కార్యాలయానికి పంపించాలని సూచించినట్లు చెప్పారు. దీంతో ఆర్డీవో ప్రభాకర్‌కు వివరాలతో కూడిన నివేదికను అందించినట్లు చెప్పారు. వేయ్యేండ్ల చరిత్ర ఉన్న ఆలయ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

రిమాండ్‌కు తరలింపు

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 8 : బైక్‌లను ఎత్తుకెళ్లిన నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నరేశ్ శుక్రవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద కొడప్‌గల్ మండలం బేగంపూర్ తండాకు చెందిన చౌవాన్ సుభాష్(31) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడు జల్సాలకు అలవాటుపడి డబ్బుల కోసం పెద్ద కొడప్‌గల్, పిట్లం, ఎల్లారెడ్డి మండలాల్లో మూడు బైకులను ఎత్తుకెళ్లాడు. వీటిని అంజని గ్రామ శివారులో దాచి అమ్మేందుకు మహారాష్ట్రకు తరలించే సమయంలో తమకు అందిన సమాచారం మేరకు నిందితుడిని పట్టుకొని మూడు బైకులు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎస్సై మహేందర్, సిబ్బంది సాయి శివ, రామేశ్, రవీందర్ పాల్గొన్నారు.

రేపు సదర్ సమ్మేళ నాన్ని విజయవంత చేయాలి

మాట్లాడుతున్న యాదవ సంఘం యువ నాయకుడు లక్ష్మణ్

కామారెడ్డి, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలో గోకుల్ సేన ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని యాదవ సంఘం యువ నాయకుడు లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు వీక్లీ మార్కెట్‌లో ఈ సదర్ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి సారి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాజు, కిరణ్, శేఖర్, మురళి, నరేందర్, రాకేశ్, ప్రకాశ్, రాజేశ్, వంశీ, రామ్ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవుని గుట్టపై ప్రత్యేక పూజలు

గాంధారి, నవంబర్ 8 : మండలంలోని మహాదేవుని(గుడిమెట్) గుట్టపై స్పటిక లింగానికి మహదేవ్ స్వామీజీ ఆధ్వర్యంలో శుక్రవారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతేడాది మండల కేంద్రానికి చెందిన హరాలే జ్యోతీ బాయి - చక్రధర్‌రావు దంపతులు స్పటిక లింగాన్ని ఏర్పాటు చేయించారు. ఏడాది పూర్తయిన సందర్భంగా పూజలు, అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

చుక్కాపూర్ ఆలయంలో దీపోత్సవం

మాచారెడ్డి, నవంబర్ 8 : మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం కామారెడ్డి సరస్వతీ శిశుమందిర్ ఆధ్వర్యంలో ఉసిరికాయలతో దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 8 : ఎంపీడీవో ప్రకాశ్‌ను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సన్మానించారు. ప్రకాశ్ ఇటీవల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టడంతో సన్మానించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సాయి బాబా, పట్టణ అధ్యక్షుడు నాగం శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఎంపిక

నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బిచ్కుంద, నవంబర్ 8 : భిక్కనూరులోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల డైరెక్టర్ రఘురాం తెలిపారు. బిచ్కుంద మండలం హస్గుల్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీలకు సౌజన్య, అంజలి, గణేశ్, తుకారాం ఎంపికైనట్లు తెలిపారు. హెడ్‌మాస్టర్ అం జయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

పాఠశాలలో వైద్యశిబిరం

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 8 : మండలంలోని అడ్విలింగాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం మత్తమాల ఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది సూది మందును ఇచ్చారు. పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు డిప్తీరియా - టెటానస్ సూది మందును అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు వైద్యపరీక్షలు

లింగంపేట, నవంబర్ 8 : మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉన్న భవితకేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు శుక్రవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఫిజియోథెరపిస్టు సాయికిరణ్‌గౌడ్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు నిత్యం వ్యాయామం చేయించడం ద్వారా వైకల్యం తగ్గుతుందని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మణికంఠ, ఐఈఆర్పీ అశ్వినితోపాటు దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED HELPERS
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు
''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.
No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

వినాయక్‌నగర్, నవంబర్ 8: నిజామాబాద్ నగరంలోని కాలూర్ చౌరస్తాలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపపిన వివరాల ప్రకారం.. కాలూర్ రోడ్డులో వైన్స్ వద్ద ఓ యువకుడు తీవ్ర గాయాలతో ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. నగర సీఐ, మూడో టౌన్ ఎస్సైలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అతడు అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. తల, ఒంటిపై గాయాలు ఉండడంతో గురువారం రాత్రి ఏదైనా ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తుండగా.. ఎవరైనా దాడి చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

మృతుడు కామారెడ్డి జిల్లా మద్నూర్‌కు చెందిన లక్ష్మణ్(28)గా గుర్తించారు. వైన్స్, పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు విద్యార్థుల ఎంపిక

మాచారెడ్డి, నవంబర్ 8 : రాష్ట్రస్థాయిలో భారత్ స్కౌట్స్ అండ్ డైమండ్ జూబ్లీ వారోత్సవాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘన్‌పూర్, సోమార్‌పేట నుంచి విద్యార్థులు ఎంపికైనట్లు రాష్ట్ర సెక్రటరీ అరుణ్, జిల్లా సెక్రటరీ శ్రీన